ప్రజాశక్తి

శుక్రవారం 24 అక్టోబర్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

స్తంభించిన జనజీవనం

- జోరు వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- రోడ్లపై నిలిచిన నీరు
- పొంగిపొర్లిన డ్రెన్లు
- నేలవాలిన వరి

బందరులో చెరువును తలపిస్తున్న రోడ్డు

బందరులో నీట మునిగిన వరి పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, విజయవాడ

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆగకుండా వర్షం కురవడంతో జనజీవనం స్తంభించింది. పాఠశాలలకు సెలవు ప్రకటించారు. కృష్ణాజిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. భారీ వర్షంతో వ్యాపార సంస్థలు తెరవలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు రోడ్ల మీదకు రాలేకపోయారు. గడిచిన 24 గంటల్లో కృష్ణాజిల్లాలో సగటున 34.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మచిలీపట్నం నార్త్, సౌత్ మండలాల్లో 112.6, అత్యల్పంగా పెదపారుపూడిలో 11.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా కేంద్రం మచిలీపట్నం జలమయం అయ్యింది. రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. కోనేరు సెంటర్, రాజాగారి సెంటర్, రేవతి సెంటర్, బస్టాండ్, రైతు బజారు, జిల్లా కోర్టు, లక్ష్మీటాకీస్, బైపాస్ రోడ్డు సెంటర్లతో పాట పలు కాలనీలు నీటితో నిండిపోయాయి. రోడ్లపై రెండు అడుగులకుపైగా నీరు నిలిచిపోయింది. రోడ్డుపై వెళుతున్న ద్విచక్రవాహనాల్లోకి నీరు చేరి మొరాయించాయి. మచిలీపట్నం నగపాలక సంస్థ కమిషనర్ బాపినీడు ముంపుప్రాంతాల్లో పర్యటించారు. నీరు బయటకు పంపేందుకు జెసిబిలతో అవుట్‌ఫాల్ డ్రైయిన్లలో పూడిక తీయించారు. పెడనలో బస్టాండ్ ప్రాంగణం నుంచి బందరు రోడ్డులో రైల్వే గేటు వరకు నీరు నిలిచింది. జిల్లాలోని పలు (మిగతా 2లో)

నేడు 'నయా ఉదారవాదం-అనంతర పరిణామాలు'పై చర్చాగోష్ఠి

హాజరుకానున్న ప్రభాత్ పట్నాయక్

విజయవాడ : "నయా ఉదారవాదం – అనంతర పరిణామాలు" అన్న అంశంపై శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో చర్చా గోష్ఠి జరుగుతుంది. సోషల్ సైన్సెస్ ట్రస్ట్, ప్రోగ్రెసివ్ ఫోరం, ఎంబివికె, మన మంచి పుస్తకం సంయుక్త ఆధ్వర్యాన జరిగే ఈ చర్చాగోష్టిలో ప్రధాన వక్తగా జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (న్యూఢిల్లీ) ఎమెరిటస్ ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ పాల్గొంటారు.

రూ.650 కోట్లు విడుదల చేయాలి

ఎపి స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్

పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య శ్రీ (ఎన్టీఆర్ వైద్య సేవ) బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ విజయవాడలోని ధర్నా చౌక్‌లో ఆషా ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. పెండింగ్ బకాయిల్లో తక్షణమే రూ.650 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

కార్పొరేటర్ల విజ్ఞానయాత్రకు పచ్చజెండా

విఎంసి స్టాండింగ్ కమిటీలో ఆమోదం

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేటర్ల స్టడీ టూర్ (విజ్ఞానయాత్ర)కు సంబంధించిన అంశాన్ని స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. ముంబై, పూణే, నాసిక్, వడోదర, అహ్మదాబాద్, రాజస్థాన్ తదితర నగరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించడానికి విజ్ఞానయాత్ర అంశాన్ని ఆమోదించాలని స్టాండింగ్ కమిటీ సభ్యులు మొహమ్మద్ రెహానా నాహిద్, శీరంశెట్టి పూర్ణచంద్రరావు, ఉద్దంటి సునీత, షేక్ రహమతున్నీసా, అలంపూరు విజయలక్ష్మి తీసుకొచ్చిన ప్రతిపాదనను స్టాండింగ్ కమిటీ ఆమోదించి ఏర్పాట్లను ఇంజినీరింగ్ విభాగం పరిశీలించాలని సమావేశం తీర్మానించింది. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన గురువారం స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఎంతో ముఖ్యమైన, ఆర్థికపరమైన అంశాలకు సంబంధించి, సమగ్రంగా చర్చించాల్సిన పలు అంశాలపై కనీస చర్చ కూడా జరగనీయకుండా మొక్కుబడిగా సమావేశాన్ని ముగించారు. తూర్పు నియోజకవర్గం పరిధిలో వర్షపునీటి సంరక్షణ గుంతలు ఏర్పాటు చేయడానికి (మిగతా 2లో)

రోల్ మోడల్‌గా ఆక్వా సాగు

వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్

మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్

ప్రజాశక్తి-గుడివాడ

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రాబోయే ఎనిమిది నెలల్లో నందివాడ క్లస్టర్లో ఆక్వా సాగు చేసి ప్రపంచానికి రోల్‌మోడల్‌గా చూపించాలని వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ అన్నారు. గురువారం స్థానిక వికెఆర్, విఎన్‌బి, ఇంజనీరింగ్ కళాశాల ఫంక్షన్ హాల్లో ఆక్వా ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో ఆంధ్ర ఆక్వా రైతుకు గ్లోబల్ గుర్తింపు లక్ష్యంగా డిజిటల్ ట్రేసబిలిటీతో నందివాడ ముందడుగు పేరుతో చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రంప్ విధించిన 50 శాతం పన్నుల ప్రభావం రాష్ట్రంలో ఎక్కువగా ఆక్వా రంగంపై చూపిందన్నారు. ఈ క్రమంలో సిఎం సూచనల మేరకు అరిపిరాలలో చేపట్టిన వినూత్న ఆక్వా సాగును (మిగతా 2లో)

తారాస్థాయికి విభేదాలు

- కొలికపూడి, చిన్ని పరస్పరం ఆరోపణలు
- టికెట్ కోసం రూ.5 కోట్లిచ్చా : ఎంఎల్‌ఎ
- వైసిపి కోవర్టు శ్రీనివాస్ : ఎంపి
- సిఎం ఆగ్రహం, అధిష్టానం వద్ద 'తిరువూరు పంచాయితీ' వాయిదా

ప్రజాశక్తి-తిరువూరు

విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాస్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. వారి మధ్య వివాదం మరింత ముదిరింది. ఇద్దరు నేతలు పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. తాజాగా ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేటలో పర్యటించిన ఎంఎల్‌ఎ కొలికపూడి...ఎంపి

కేశినేని శివనాథ్‌పై సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆరోపణలు చేశారు. ఎంపికి డబ్బులు ఇచ్చానంటూ ఎంఎల్‌ఎ (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

రోల్ మోడల్‌గా ఆక్వా సాగు

సందర్శించడం జరిగిందన్నారు. ఆక్వా ఎక్స్ఛేంజి సంస్థ సుమారు 60 వేల ఎకరాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఐఓటి పరికరాలతో ఆక్వా సాగు మోడల్‌గా చేస్తుండటం శుభ పరిణామన్నారు. ఇటువంటి వినూత్న విధానాలను రాష్ట్రమంతా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏపి ఎస్ఎడిఎ ద్వారా ఆక్వా రంగంలో పలు సవరణలు చేసి ఆక్వా సాగు సులభతరం చేశామన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆక్వా రైతులకు మాత్రమే విద్యుత్ సబ్సిడీ వర్తిస్తుందన్నారు. ఈ నూతన విధానం వల్ల రైతుకు ట్రేసబిలిటీతో పాటు అతి ముఖ్యంగా ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. బీమా కంపెనీలు కూడా బీమా చేసేందుకు ముందుకు వస్తున్నాయన్నారు. ఆక్వా సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన ఆక్వా ఎక్స్ఛేంజి సంస్థ, ఆ పద్ధతిలో ఆక్వా సాగు చేస్తున్న అభ్యుదయ రైతు విఎల్ కుమార్‌రాజు అభినందనీయులన్నారు. కొందరు రైతులు ఆక్వా సాగులో కోళ్ల వ్యర్థాలను వినియోగిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆ విధంగా చేయడం చట్టరీత్యా నేరమన్నారు. రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రామ్‌శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 5.75 లక్షల ఎకరాల్లో 1800 గ్రామాల్లో ఆక్వా సాగు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆక్వాసాగుపై రైతులకు అవగాహన కలిగించి వారి పేర్లు నమోదు చేసుకునేందుకు సమాయత్తం చేయాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డికె బాలాజీ మాట్లాడుతూ తొలి విడతగా నందివాడ మండలంలోని ఆరు గ్రామాలను ఒక క్లస్టర్గా ఏర్పాటు చేసి పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని, అందులో నందివాడ, పుట్టగుంట, అరిపిరాల, రామాపురం, వెన్ననపూడి, తుమ్మపల్లి గ్రామాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మత్స్యశాఖ జెడి అయ్యా నాగరాజా, గుడివాడ ఆర్‌డిఓ జి బాలసుబ్రమణ్యం, ఏపి ఎస్ఏడిఏ కార్పొరేషన్ డైరెక్టర్ రాజబాబు, గుత్తికొండ శ్రీరాజబాబు పాల్గొన్నారు.

తారాస్థాయికి విభేదాలు

తన వాట్సప్ స్టేటస్‌లోనూ, ఆయన అనుచరులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. 2024 ఎన్నికల్లో కేశినేని శివనాథ్ (చిన్ని) తనను రూ.5 కోట్లు అడిగారని పేర్కొంటూ, ఈ నేపథ్యంలో తన అకౌంట్ నుంచి ఎవరెవరికి ఎంత బదిలీ చేశానో తెలియజేస్తూ ఎంఎల్ఎ కొలికపూడి తన బ్యాంక్ స్టేట్‌మెంట్‌ను స్టేటస్‌లో పెట్టారు. “2024 ఫిబ్రవరి 7న రూ.20 లక్షలు, ఫిబ్రవరి 8న రూ.20 లక్షలు, ఫిబ్రవరి 14న రూ.20 లక్షలు కేశినేని చిన్ని ఖాతాకు బదిలీ చేశా. పోరంకిలో చిన్ని పిఎ మోహన్‌కు రూ.50 లక్షలు.. గొల్లపూడిలో నా మిత్రుల ద్వారా రూ.3.5 కోట్లు ఇచ్చా.. ఈ వివరాలన్నీ రేపు (శుక్రవారం) మాట్లాడుకుందాం, నిజం గెలవాలి... నిజమే గెలవాలి’ అంటూ పోస్టు పెట్టారు.

వైసిపికి కోవర్టుగా కొలికపూడి : ఎంపి కేశినేని చిన్ని ఆరోపణ

మరోవైపు ఎంఎల్ఎ కొలికపూడిపై ఎంపి కేశినేని చిన్ని ప్రత్యారోపణలు చేశారు. “తిరువూరులో దొంగే దొంగ అని అరుస్తున్నాడు. నాపై విమర్శలు చేసిన వారు సాక్ష్యాలు ఇవ్వాలి. నేను డబ్బులు సంపాదించుకోవాలంటే తిరువూరు వరకూ రావాల్సిన అవసరం లేదు. నేను ఎటువంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదు, విజయవాడ ఉత్సవ్‌ను ఘనంగా నిర్వహించా, తిరువూరు ఎంఎల్ఎ వ్యవహారశైలి ఇప్పటికే పార్టీ దష్టికి వెళ్లింది” అని వ్యాఖ్యానించారు. ఎంఎల్ఎ కొలికపూడి వైసిపికి కోవర్టుగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మండలం అక్కపాలెం, మునకుళ్ల, వావిలాల గ్రామాల్లో ఆయన గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వావిలాల సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ‘మొన్నటి వరకు కొలికపూడి నన్ను దేవుడన్నారు. ఇప్పుడు దెయ్యం ఎందుకయ్యానో ఆయనే సమాధానం చెప్పాలి. చంద్రబాబు, లోకేశ్, పవన్‌ను విమర్శించే వారిని శత్రువుల్లాగే చూస్తా. నేను వైసిపి నేతలతో అంటకాగే నాయకుడిని కాదు. తిరువూరులో నాలుగేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా” అని అన్నారు. వైసిపి రౌడీషీటర్‌తో కుమ్మక్కై ఇసుక మాఫియా నడిపిస్తున్న ఎంఎల్ఎ బండారాన్ని అక్కపాలెంలో టిడిపి కార్యకర్తలు బయటపెట్టారని వివరించారు. మరోవైపు ఎంపి, ఎంఎల్ఎ మధ్య విభేదాల నేపథ్యంలో టిడిపి అధిష్టానం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌కు శుక్రవారం ఇద్దరు నేతలను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలిచి మాట్లాడతారని ముందుగా ప్రచారం జరిగినా వీరి వ్యవహారంపై సిఎం చంద్రబాబు దుబాయ్ నుంచి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పల్లా శ్రీనివాస్‌తో ఫోన్‌లో మాట్లాడి దుబాయ్ నుంచి వచ్చిన వెంటనే తానే చిన్ని, కొలికపూడితో మాట్లాడతారనని స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో శుక్రవారం జరపాల్సిన ‘తిరువూరు పంచాయితీ’ని పల్లా రద్దు చేసినట్లు తెలిసింది.

కార్పొరేట్ల విజ్ఞానయాత్రకు పచ్చజెండా

అవసరమైన రూ. 49.50 లక్షలు జనరల్ ఫండ్ నుంచి ఖర్చు చేసేందుకు, పరిపాలనా పరమైన ఆమోదం పొంది, రూ.5 లక్షల్లోపు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసర 180 పనులకు సంబంధించి రాటిఫై చేస్తూ సమావేశం తీర్మానం చేసింది. 32వ డివిజన్ అయోధ్యనగర్ డ్రైనేజి పంపింగ్ స్టేషన్ నుంచి బుడమేరు బ్రిడ్జీ వరకు సికెరెడ్డి రోడ్డు వెంబడి ఉన్న పైప్‌లైన్ మార్చడానికి అయ్యే రూ.30 లక్షల అంచనా విలువకు సమావేశం ఆమోదం తెలిపింది. 64వ డివిజన్ కుందావారి కండ్రికలోని శ్రీ సిటీ వెంచర్‌కు కొత్త మంచినీటి పైప్‌లైన్ వేసేందుకు టెండర్ పిలిచిన విధానాన్ని ర్యాటిఫై చేయడానికి తీసుకొచ్చిన ప్రతిపాదనను సమావేశం వాయిదా వేసింది. 57వ డివిజన్ ఆర్‌ఆర్‌పేటలోని మసీదు పరిసర ప్రాంతంలో డబ్ల్యుఎంఎం లేదా జిఎస్‌బి రోడ్డు వేయడానికి రూ.49.01 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపట్టడానికి, 64వ డివిజన్ కండ్రికలోని బీమరెడ్డి రామిరెడ్డి రోడ్డు ఎదురుగా ఉనన పరిసర ప్రాంతాల్లో జిఎస్‌బి రోడ్డు వేయడానికి రూ.38.62 లక్షల అంచనా వ్యయానికి సంబంధించి, ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని మొదటి అంతస్తులో ఎ బ్లాక్‌ను జిల్లా సబ్‌జైళ్ల కార్యాలయం ఏర్పాటుకు కేటాయిస్తూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎ-బ్లాక్‌లోని 1512 చదరపు అడుగుల విస్తీర్ణంనకు నెలసరి అద్దె రూ.22,680 నిర్ణయిస్తూ రెండు సంవత్సరాల లీజు అంశాన్ని సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో చీఫ్ ఇంజినీర్ ఆర్ శ్రీనాథరెడ్డి, సిఎంఒహెచ్ డాక్టర్ కె అర్జున్‌రావు, ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, మూడు సర్కిళ్ల ఇఇలు చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, సామ్రాజ్యం పాల్గొన్నారు.

స్తంభించిన జనజీవనం

మండలాల్లో ముందస్తుగా నాట్లు వేసిన వరి పొలాలు నేలవాలాయి. మచిలీపట్నంలో 34, హెక్టార్లు, తోట్లవల్లూరు మండలంలో రెండు హెక్టార్లలో వరి పొలాలు నేలవాలాయి.

ఎన్‌టిఆర్ జిల్లాలో అత్యధికంగా విజయవాడ ఈస్ట్‌లో 24.0, అత్యల్పంగా వత్సవాయి మండలంలో 1.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. విజయవాడలో 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు విజయవాడ చిత్తడిచిత్తడిగా మారింది. డ్రైయిన్లు పొంగిపొర్లుతున్నాయి. రహదారులపై పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొండల పైనుంచి వర్షపు నీరు దిగువకు ప్రవహించడంతో తూర్పులోని పాలీక్లీనిక్ రోడ్డు, పశ్చిమ చిట్టినగర్ ఏరియా ప్రాంతం, ఎంజి రోడ్డు, ఏలూరు రోడ్డు, జిఎస్ రాజుఉ రోడ్డు తదితర ప్రధాన రహదారులకు ఇరువైపులా నీరు నిలిచింది. ఔట్‌ఫాల్ డ్రైయిన్ లేనందున కృష్ణలంక రిటైనింగ్ వాల్ వెంబడి నీరు ఊట కారణంగా ఇళ్ల మధ్యలో పెద్ద ఎత్తున నీరు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు అవస్థలు పడ్డారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎల్‌బిఎస్ నగర్, పటేల్‌నగర్ ఏరియాల్లో ఇళ్ల ముందు నీరు నిలిచిపోయింది. డ్రైన్లు పొంగి రహదారులను ముంచెత్తడంతో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది.

NOTICE

In the Court I Addl Civil Judge (Junior Division) at Vijayawada
I.A.No. 571/2023
in
O.S.No. 2282/2023

Between:
1) Goddeti Seshagiri Rao
2) Goddeti Srinivasa Rao
- Petitioners / Plaintiffs
And
Goli Pusphavathi And 8 others
- Respondents / Defendents

షేక్ నాసర్‌బీ, భర్త: షేక్ సుభానీ, వయస్సు: 65 సం॥లు, నివాసం: డో.నెం. 76-10/3-42, బ్యాంక్ సెంటర్, చర్చి రోడ్డు, భవానీపురం, విజయవాడ-520012.-8వ ప్రతివాది

పై నెంబరు పిటీషన్‌లో, 8వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం ది. 06-11-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున పైన తెల్పిన రెస్పాండెంటు వాయిదా తేదీ నాడు పై కోర్టు నందు ఉదయం గం. 10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ అడ్వకేట్ ద్వారా గానీ, హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెల్పుకోవలసినది లేని యెడల మీకు పరోక్షంగా కోర్టు వారు తీర్మానించగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
ఇట్లు
మొహమ్మద్ ఆరిఫ్, అడ్వకేట్
మాచవరం, విజయవాడ-04,
సెల్: 9848333233
వాయిదా తేది: 06-11-2025

బహిరంగ ప్రకటన

నా క్లైయింట్ M/s Repco Home Finance Limited, Tenali Branch వారిచే సంజాయిషి పొంది తెలియచేయునది ఏమనగా 1) దూసనపూడి హిమనాగు S/o రామారావు 2) భోగిరెడ్డి హిమనాగ గీత D/o రామరావు గాయత్రినగర్, రామలింగేశ్వర నగర్, విజయవాడ అను వారలకు తల్లి గారైనా దూసనపూడి ఉషారాణి W/o రామారావు (లేటు) వారికి పటమట సబ్-రిజిస్టర్ ఆఫీసునందు, రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం.3377/2005 విక్రయ దస్తావేజు రీత్య సంక్రమించిన ఆస్థిలో వారు, వారి స్వార్జిత ధనముతో, విజయవాడ నగర పాలకసంస్థ నందు ప్లాన్ పొంది దానిలో నిర్మించబడిన గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్థు బిల్డింగ్ నిర్మించి ఉన్నారు. సదరు ఉషారాణి మరణంతరము, వారి వారసులైనా, హిమనాగు, హిమనాగ గీత అనువారలు ఋణము అవసరమని నా క్లైయింట్‌ను కోరియున్నారు. కావున వారు ఈ క్రింద షెడ్యుల్ ఆస్థిని హమీగా చూపినారు. దీనిపై ఎవరికైనా, ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల పక్షం రోజులలో తెలియచేయ మనవి.

షెడ్యూల్ ఆస్థి : ఎన్‌టిఆర్ జిల్లా రిజిస్టర్ వారి పరిధిలోని పటమట సబ్ రిజిస్టర్ యిలాకా, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో చేరినటువంటి R.s. No. 54/2, 3 దఖాలు, డోర్.నెం. 61-22/1-15 దఖాలా 177-8 చ.గ స్థలం అందులో నిర్మించియున్న జి+2 బిల్డింగ్‌నకు హద్దులు
తూర్పు : తిరుపతయ్య గారి అస్థి హద్దు
దక్షిణం : మేకల శివయ్య గారి అస్థి హద్దు
పడమార : మున్సిపల్ కార్పోరేషన్ వారి రోడ్డు
ఉత్తరం : పమిడి శివపార్వతి గారి అస్థి

K. HARI KRISHNA
ADVOCATE
KOTHAPET - TENALI
CELL: 9440757654

NOTICE

In the Court I Addl Civil Judge (Junior Division) at Vijayawada
O.S.No. 2282/2023

Between:
1) Goddeti Seshagiri Rao
2) Goddeti Srinivasa Rao
- Plaintiffs
And
Goli Pusphavathi And 8 others
- Defendents

షేక్ నాసర్‌బీ, భర్త: షేక్ సుభానీ, వయస్సు: 65 సం॥లు, నివాసం: డో.నెం. 76-10/3-42, బ్యాంక్ సెంటర్, చర్చి రోడ్డు, భవానీపురం, విజయవాడ-520012.-8వ ప్రతివాది

పై నెంబరు పిటీషన్‌లో, 8వ ప్రతివాది హాజరు నిమిత్తం ది. 06-11-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున పైన తెల్పిన ప్రతివాది వాయిదా తేదీ నాడు పై కోర్టు నందు ఉదయం గం. 10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ అడ్వకేట్ ద్వారా గానీ, హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెల్పుకోవలసినది లేని యెడల మీకు పరోక్షంగా కోర్టు వారు తీర్మానించగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
ఇట్లు
మొహమ్మద్ ఆరిఫ్, అడ్వకేట్
మాచవరం, విజయవాడ-04,
సెల్: 9848333233
వాయిదా తేది: 06-11-2025

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: తూర్పు నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ ఇఎస్ఐ హాస్పిటల్ పరిసర ప్రాంతాలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. అక్కడి స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డివిజన్‌లో రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులను, 12వ సచివాలయం దగ్గర రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి సమస్యనూ పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడి బాబూరావు, గుత్తికొండ కష్ణమోహన్, జంగం సునీల్, తూమాటి ప్రేమ్‌నాథ్, గద్దె రమేష్, యలమంచిలి పండు, బండి కొమలి, దాసరి గాబ్రియేల్, ముసునూరి నరేంద్ర, రాగాని సాయి, దశరథరామయ్య, గుంజి ఏసు, గల్లా రవి, ఈఈ సామ్రాజ్యం, ఏఈ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, ANUMALA HANUMANTA RAO, S/O. ANUMALA SATYANARAYANA (Old Name), residing at 11-144/1, Society Bazar, Near Petrol Bunk, Kanchikacharla Mandalam, Kanchikacharla, NTR District, Andhra Pradesh-521180. My Name has been changed to **ANUMALA HANUMANTH RAO, S/O. ANUMALA SATYANARAYANA (New name).** Here after my name is known as **ANUMALA HANUMANTH RAO, S/O. ANUMALA SATYANARAYANA (New name).**

ఒరిజినల్ హెల్త్ కార్డు పోయినది

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీలో డోర్ నెం. 10-119/100 నందు కొక్కిలిగడ్డ ఏసుపాదం తండ్రి దేవసహాయం ఉంటున్నాను. నేను ఆర్మీలో పని చేసి రిటైర్డ్ అయ్యాను. ఈ నెల 17న కొండపల్లి నుంచి ఇబ్రహీంపట్నం వైపు బస్సు లో వస్తున్న సమయంలో నాకు చెందిన ఈ సీ హెచ్ ఎస్ ఒరిజినల్ కార్డు (HY 0000 0298 7330) హెల్త్ కార్డు పోయినది. ఎంత వెతికిన దొరకలేదు. ఎవరికైనా దొరికితే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో గానీ కింది అడ్రస్‌కు గానీ అందజేయగలరని కోరుతున్నాను.

కొక్కిలిగడ్డ ఏసుపాదం,
తండ్రి దేవసహాయం,
కొండపల్లి మున్సిపాలిటీ,
డోర్ నెం 10-119/100,
ఇబ్రహీంపట్నం మండలం,
ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్,
పిన్ కోడ్ - 521228.

పేరు మార్పు / సవరణ

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నేను ఏసుపోగు మేరీ, తండ్రి ఏసుపోగు చెంచయ్య (లేటు), డోర్ నెం.5-7/8-116బి, కె.యల్.రావు నగర్,8 వ లైన్, విజయవాడ-9, ఎన్టీఆర్ జిల్లాలో నివసిస్తున్నాను. నా (పాత)పేరు ఏసుపోగు మేరీ నుండి ఆధార్ కార్డులో ఉన్న ప్రకారం (కొత్త) పేరు **పరిసిపోగు మేరీ స్వర్ణలత, భర్త పరిసిపోగు పాపారావు** గా మార్చుకున్నాను. ఇక నుంచి నా పేరు **పరిసిపోగు మేరీ స్వర్ణలత** గా పిలువబడుతుంది. కావున ఈ సందర్భంగా పత్రిక ముఖంగా మీ అందరికీ తెలియజేయుచున్నాను.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:

1. శ్రీ కోడూరు లక్ష్మణ్ రావు, తండ్రి: వీరయ్య, డి.నెం. 31-10-11/1, పాత మలేరియా హాస్పిటల్ రోడ్డు, మాచవరం, విజయవాడ అర్బన్, ఆంధ్రప్రదేశ్ -520004. **2. శ్రీ దిలీప్ కుమార్ కోడూరు,** తండ్రి: కె లక్ష్మణ రావు, హెచ్.ఐ.జి-123, రోడ్డు నెం-4, మమత హాస్పిటల్ దగ్గర, కె.పి.హెచ్.బి, తిరుమలగిరి, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072. **3. శ్రీ కోడూరు లక్ష్మణ్ రావు,** తండ్రి: వీరయ్య, డోర్ నెం. 31-23-32/2, మెట్లపైన, పోస్ట్ ఆఫీస్ దగ్గర, కుటుంబ రావు వీధి, మాచవరం, విజయవాడ. **4. శ్రీ దిలీప్ కుమార్ కోడూరు,** తండ్రి: కె లక్ష్మణ్ రావు, డోర్ నెం. 31-23-32/2, మెట్లపైన, పోస్ట్ ఆఫీస్ దగ్గర, కుటుంబ రావు వీధి, మాచవరం. **5. శ్రీ కోడూరు లక్ష్మణ్ రావు,** తండ్రి: వీరయ్య, డి.నెం.8-104, ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1, సాయి కృష్ణ రెసిడెన్సీ, జెడ్.పి హై స్కూల్ దగ్గర, నిడమానూరు గ్రామం, విజయవాడ రూరల్, కృష్ణాజిల్లా-521104. **6. శ్రీ దిలీప్ కుమార్ కోడూరు,** తండ్రి: కె లక్ష్మణ్ రావు, డి.నెం. 8-104, ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1, సాయి కృష్ణ రెసిడెన్సీ, జెడ్.పి హై స్కూల్ దగ్గర, నిడమానూరు గ్రామం, విజయవాడ రూరల్, కృష్ణాజిల్లా-521104.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ కోడూరు లక్ష్మణ్ రావు కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 13-09-2024** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 17-04-2025**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్-ఏ: ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు, గుణదల రిజిస్ట్రార్ కార్యాలయం, నిడమానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిమితుల్లో గల ఆర్.ఎస్.నెం. 162/1 లో 242 చదరపు గజాల విస్తీర్ణంలో 30 చదరపు గజాల అవిభక్త మరియు అనిర్దిష్ట ఉమ్మడి హక్కు గల స్థలం, సమీప డోర్ నెం. 8-104. **హద్దులు: తూర్పు:** ఐనంపూడి లవ్‌కుమార్ మరియు ఇతరుల ఆస్తి. **దక్షిణం:** జెడ్.పి. హైస్కూల్ కు చెందిన ఆస్తి. **పడమర:** మొవ్వ భాగ్య సాయి ప్రసన్న లక్ష్మి గారి ఆస్తి. **ఉత్తరం:** 18 అడుగుల వెడల్పు గల రోడ్డు.

షెడ్యూల్-ఏ ఆస్తిలో నిర్మించిన సాయి కృష్ణ రెసిడెన్సీలోని గ్రౌండ్ ఫ్లోర్ లోని బాల్కనీలతో సహా 840 చదరపు అడుగుల విస్తీర్ణం మరియు 50 చదరపు అడుగుల కామన్ ఏరియా, 85 చదరపు అడుగుల పార్కింగ్ ఏరియా, నీరు, డ్రైనేజీలు, రాకపోకలు వంటి ఉమ్మడి వినియోగ సౌకర్యాలతో సహా గల ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1. **హద్దులు: తూర్పు:** ఈ ఫ్లాట్ బాల్కనీ పరిధిలోకి వచ్చే ఐనంపూడి లవ్ కుమార్ మరియు ఇతరుల ఆస్తి. **దక్షిణం:** జెడ్.పి. హైస్కూల్ కు చెందిన ఆస్తి. **పడమర:** మొవ్వ భాగ్య సాయి ప్రసన్న లక్ష్మి గారి ఆస్తి. **ఉత్తరం:** కామన్ ఏరియా, మెట్లదారి.

తేది: 22-10-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

భారీ వర్షాలతో ఇక్కట్లు

- రోడ్లు జలమయం
- పంట పొలాలు మునక-ఆందోళనలో రైతులు

బందరులో జలమయమైన రహదారి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : వర్షాలతో మచిలీపట్నంలో పలు రహదారులు జలమయమయ్యాయి. డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో నీరు పోయే మార్గంలేక రోడ్లు చెరువులను తలపించాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణాజిల్లాలో సరాసరి వర్షపాతం 34.4 మిల్లీమీటర్లుగా నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అత్యధికంగా మచిలీపట్నంలో 112.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మచిలీపట్నం తర్వాత నాగాయలంకలో 76.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అత్యల్పంగా పెదపారుపూడి మండలంలో 11 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని అధికారులు తెలిపారు.

దివిసీమలో విస్తారంగా వర్షాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో అవనిగడ్డ మండలంలో గత రెండు రోజుల నుండి నాలుగు సెంటీమీటర్ల మేర వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అయితే మరో అల్పపీడనం పొంచి ఉందని అది తుఫానుగా మారే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే మూడు వంతులు పెట్టుబడి పెట్టి పంట చేతికి వస్తుందని ఆశపడుతున్న సమయంలో ఇప్పుడు గనక భారీ వర్షాలు, తుపాను గాలులు వస్తే పంట పూర్తిగా దెబ్బతిని ఎందుకు పనికి రాకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

క్రీడ మైదానంలో వర్షపు నీరు తొలగింపు

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో నిలువ ఉండడంతోపాటు, క్రీడా మైదానంలో దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రాకర్స్ షాపుల వద్ద వ్యర్థాలు, అట్టపెట్టెలు మిగిలి పోవడంతో ఆ ప్రాంతమంతా ఆ పరిశుభ్రంగా ఉండడంతో వాకర్స్ సభ్యులు, వర్షపు నీటిని తొలగించే కార్యక్రమం చేపట్టారు. గురువారం వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొండవీటి మురళి ఆధ్వర్యంలో వాకర్ సభ్యులు డ్రైనేజీ తూముల వద్ద పూడుకుపోయిన చెత్తను తొలగించి వర్షపు నీరు పోయే విధంగా చర్యలు చేపట్టారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : బుద్ధ ప్రసాద్

దివిసీమలో భారీ వర్షాలు అనే పద్యంలో అధికారులు అప్రమ త్తంగా ఉండాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ముంపు సమస్య తలెత్తకుండా ఎక్కడికక్కడ తక్షణ చర్యలు చేపట్టేందుకు అనుగుణంగా, డ్రైనేజీ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. తీర గ్రామాల్లో నీటి సంఘాల అధ్యక్షులు, బీసీ ప్రతినిధులను సమన్వయం చేసుకొని వర్షపునీరు సక్రమంగా డ్రైనేజీల ద్వారా తొలగిపోయేలా చర్యలు చేపట్టాలని బుద్ధ ప్రసాద్ కోరారు.

ఉయ్యూరులో రోడ్లు జలమయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో గురువారం ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి రోడ్లు, పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఉదయం కురిసిన భారీ వర్షానికి రోడ్లపై మోకాలు లోతు నీరు నిలిచింది. కాటూరురోడ్డులో హైవే అండర్ పాస్ వద్ద ఇరువైపులా సర్వీస్ రోడ్డుపై నీరునిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. గండి గుంటవద్ద సర్వీస్ రోడ్డు నీటముునిగింది. రోడ్లపక్కన డ్రైన్ సౌకర్యం లేకపోవడంవల్ల వర్షపునీరు పోయే మార్గం లేక నీరు నిలిచి పోతుంది. రెండురోజులుగా కురుస్తున్న వర్షాల వరిపంటకు నష్టం కలుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరికంకులు పాలుపోసుకునే స్థితిలో ఉండగా వర్షం వల్ల తప్పలుగా మార తాయని రైతులు భయపడుతున్నారు.

చల్లపల్లిలో పల్లపు ప్రాంతాలు జలమయం

ప్రజాశక్తి-చల్లపల్లి : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించింది. మండలంలోని పల్లపు ప్రాంతాలు జలమయంగా మారాయి. గ్రామీణ ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో నీటి నీరు పారుదల లేక ఆవాసాల మధ్య ఉన్న పల్లె ప్రాంతాల్లో చేరి ఈగలు దోమలకు నిలయంగా మారాయి. చల్లపల్లిలోని నారాయణరావు నగర్ గురుకుల పాఠశాల సమీపంలో, వైఎస్సీ ఫేజ్ 1 ఫేజ్ 2 ఫేజ్3 కాలనీలలో ఇళ్లల్లోకి నీరు చేరడంతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చల్లపల్లిలోని బస్సు ప్రయాణికుల ప్రాంగణం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణ జలమయంగా మారాయి. నడకుదురు, చల్లపల్లి ప్రధాన రహదారిలో గోతులలో నీరు చేరటంతో తటాకాన్ని తలపిస్తున్నాయి. మండల పరిధిలోని వెలివోలు ఎస్సీ కాలనీలో అంతర్గత రోడ్లు నీటి మునగటంతో ఆ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉయ్యూరు మండలం కాటూరు రోడ్డులో అండర్పాస్ వద్ద నిలిచిన వర్షపునీరు

మొవ్వలో చెరువులను తలపిస్తున్న ఆర్ అండ్ బి రహదారులు

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మొవ్వ, కూచిపూడి గ్రామాలలో ఆర్ అండ్ బి ప్రధాన రహదారులు పూర్తిగా గోతులు మయంగా తయారయ్యాయి. వర్షపు నీరు నిలవ ఉండి వాహనదారులకు పాదచారులకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. ఇటువంటి పరిస్థితి దాపురించకుండా అధికారులు ఎప్పటికప్పుడు రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటు చేస్తే వెంటనే నీరు వెళ్ళిపోయే విధంగా ఉండేది. కానీ అధికారుల అలసత్వం వలన కూచిపూడి, మొవ్వ సెంటర్లలో నీరు నిలవ ఉండటం వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గుడివాడలో కంట్రోల్ రూం ఏర్పాటు

ప్రజాశక్తి - గుడివాడ : భారీ వర్షాల కారణం చేత గుడివాడ పురపాలక సంఘంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి సిబ్బందికి విధులు కేటాయించినట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శానిటేషన్, నీరు నిలవ ఉండడం, స్ట్రీట్ లైటింగ్ పురపాలక సంఘం కు సంబంధించి ఇతర కంప్లైంట్స్ ఏమైనా ఉన్న యెడల గుడివాడ పురపాలక సంఘం యొక్క హెల్ప్ లైన్ నెంబర్ - 8712624774కు ఫోన్ చేసి గాని లేదా వాట్సాప్ ద్వారా (ఫొటోస్,లొకేషన్) తో సమాచారం కార్యాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కోడూరు : విద్యుత్ ఘాతానికి గురై ఒకరు మృతిచెందిన సంఘటన కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డెరపాలెం లో చోటుచేసుకుంది. కోడూరు ఎస్సై చాణిక్య తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సానందుల నాంచారయ్య (60) తనకి ఉన్న చిన్నపాటి పూరిపాకలో జీవిస్తుంటాడు. బుధవారం విద్యుత్ షాక్ కి గురై మృతి చెందినట్లు మృతిని కుమార్తె తన్నీరు మంగమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-పామర్రు : స్థానిక చల్లపల్లిరోడ్‌లోని నాగులేరు కాలువ వంతెన వద్ద గుర్తు తెలియని పురుషుని మృతదేహం కాలువలో కొట్టుకు వచ్చింది. పామర్రు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మృతదేహాన్ని బయటకు తీయించి పంచనామా నిమిత్తం గుడివాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహం నీటిలో నానడం వల్ల గుర్తుపట్టలేని స్థితిలో ఉందని తగు సమాచారం ఉన్న ఎడల పామర్రు పోలీస్ స్టేషన్ను తెలియజేయాలని ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

నిందితుడిని అరెస్టుచేసి నడిపించుకుంటూ కోర్టులో హాజరుపరిచేందుకు తీసుకు వెళుతున్న పోలీసులు

అత్యాచారం కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఎనిమిది సంవత్సరాల బాలికప్తై లైంగిక దాడి చేసిన ఉయ్యూరుకు చెందిన వ్యక్తిని గురువారం పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ నుండి నడిపించుకుంటూ వెళ్లి కోర్టులో హాజరుపరిచారు. గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం తనపిల్లలతో కలసి రోజు ఆడుకుంటూ ఉండే ఎనిమిది సంవత్సరాల మేనకోడలు అయ్యే చిన్నారికి చాక్లెట్లు ఆశచూపి షేక్ చాన్ బాషా పలుమార్లు అత్యాచారం చేసి ఎవరికైనా చెపితే చంపేస్తానని చాకుతో బెదిరించేవాడని అన్నారు. వినాయక చవితి దగ్గర నుండి దీపావళి రోజు వరకు పలుమార్లు బాలికను లైంగికంగా వేధిస్తున్న విషయం రెండురోజుల క్రితం బయటకు పొక్కడంతో స్థానికులు అతనిక దేహశుద్ధిచేసి పోలీసులకు అప్పగించారు. తల్లితండ్రుల ఫిర్యాదుమేర కేసునమోదు చేసి దర్యాప్తులో సాక్ష్యాలు సేకరించి కోర్టులో హాజరుపరిచామని, త్వరితగతిన ట్రయల్ జరిపించేలా ఏర్పాట్లుచేస్తామని శ్రీనివాసరావు తెలిపారు.

విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏజీఅండ్ఎస్ఎస్ డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్), రెడ్ రిబ్బన్ క్లబ్, లయన్స్ క్లబ్ విజయవాడ రూరల్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 60 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల కన్వీనర్ తాతినేని శ్రీహరిరావు శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ 18 నుంచి 60 సంవత్సరాల లో పు వయస్సుకలిగిన ప్రతిఒక్కరు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయవచ్చని, ప్రతి మూడు నెలలకు ఒకసారి చేస్తే ఇబ్బంది ఉండదన్నారు. లయన్స్ క్లబ్ ట్రెజరర్ కె.శివరామకష్ణ మాట్లాడుతుతూ రక్తదానంపై అపోహలు వలదని, రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కె. శేఖర్బాబు, ఎంఎల్ఎస్ కుమారి, ఎస్ సీసీ ఆఫీసర్ పి.శ్రీరామ్మ, ఎం డినూర్ అభినందించారు.

రక్తదానం చేస్తున్న ఏజీ అండ్ ఎస్ ఎస్ కళాశాల విద్యార్థులు

పేదలకు ఆహారం అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మచిలీపట్నం నగరమంతా నీటిమయమైంది. ఉదయం నుండి ఏకధాటిగా కురుస్తున్న వర్షానికి కొంతమంది పేద ప్రజలకు ఇంటిలో సరైన సదుపాయాలు లేకపోవటంతో వంట చేసుకునే పరిస్థితి లేక దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారు. ఈడేపల్లి, నారాయణపురం, బైపాస్ రోడ్ లోని సంచార జాతుల వారి రోజువారి జీవనానికి వర్షం తో ఆటంక ఏర్పడింది. డబ్బులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. వీరి ఆకలి, బాధలను తెలుసుకున్న స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఆకూరి శ్వేత, చిలకలపూడి పోలీస్ స్టేషన్ ట్రైని.ఎస్.ఐ చందన ఇరువురు స్వచ్ఛందంగా తమ సొంత డబ్బులతో ఆహారాన్ని తయారు చేయించి రోడ్డు పక్కన నివసించే నిరుపేద సంచార జాతుల వారికి ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.

రహదారి బాగుచేయాలని మహిళల వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం చెక్ పోస్ట్ సమీపంలోని ముస్లిం ఏరియాలో రహదారి నిర్మాణం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ రహదారి నిర్మాణం చేయకపోవడంతో ఆ ప్రాంత మహిళలు, చిన్నారులు, వద్దులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మోకాలు లోతు మురికి నీళ్లలో మహిళలు తాగునీరు కు వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. దీనిపై సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎంవి కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమలో వ్యవసాయ అభివద్ధికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు కృషి చేశారని టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ అన్నారు. గురువారం అవనిగడ్డలో ఎంవి కృష్ణారావు శతజయంతి వేడుకల్లో భాగంగా ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ పేదలు సాగు చేస్తున్న భూములను, ఖాళీగా ఉన్న భూములను, రిజర్వ్ ఫారెస్ట్ భూములను, లంక భూములను 400 సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేయించి, లీజుకు ఇప్పించి, వాటి సేద్యానికి రుణాలు ఇప్పించి ఒక బహత్తర వ్యవసాయ పథకాన్ని ఏర్పాటు చేశారన్నారు. తద్వారా ఆ భూములకు పట్టాలిపించి దాదాపు 20 వేల కుటుంబాలకు జీవనోపాధి కల్పించారని ఆదినారాయణ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, జనసేన ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనప రెడ్డి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పిఎసిఎస్ చైర్మన్‌గా శ్రీనాథ్ ప్రమాణ స్వీకారం

విజయవాడ రూరల్ : ది విజయ కుందా వారి కండ్రిక సంఘం లిమిటెడ్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఎసిఎస్) నూతన త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. కమిటీ చైర్మన్‌గా సాదం శ్రీనాథ్, డైరెక్టర్లుగా పొన్నం శేషగిరి, దేవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని నూతన కమిటీ చైర్మన్‌ను, డైరెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు మేనేజర్ పి.వి.శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ వి.సాయికుమార్, సొసైటీ సిఇఒ ఎస్.వీరాంజనేయులు, టిడిపి నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎబి వెంకటేశ్వరరావు వ్యాఖ్యలు సరి కాదు

- కాపు నేత ఆకుల శ్రీనివాస్

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : అమానుష హత్యకు గురైన తిరుమల శెట్టి లక్ష్మీనాయుడు కుటుంబానికి కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయంపై మాజీ పోలీసు అధికారి ఎబి వెంకటేశ్వరరావు వ్యాఖ్యలు దారుణమని కాపు సామాజిక వర్గ ప్రముఖులు ఆకుల శ్రీనివాస్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. దారుణ హత్యకు గురైన లక్ష్మీనాయుడు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆదుకోవడం తప్పు అనేలా ఆయన మాట్లాడడం చూస్తే కాపు సామాజిక వర్గం పట్ల ఎబి వెంకటేశ్వరరావు వైఖరి ఎలా ఉందో అర్థమవుతుందని ధ్వజమెత్తారు. కులాల మధ్య విభేదాలను రెచ్చగొట్టేలా ఎబి వెంకటేశ్వరరావు వ్యాఖ్యలు చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

40వ డివిజన్లో సంతకాల సేకరణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ: కూటమి ప్రభుత్వం పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విధానాన్ని ఉపసంహరించుకోవా లని 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి డిమాండ్ చేశారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఇచ్చిన పిలుపుమేరకు కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. 4 వేల మంది సంతకాలను సేకరించి, ఆ పత్రాలను మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌కి అందజేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా డివిజన్ వ్యాప్తంగా పనిచేసిన నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ క్లస్టర్ త్రీ ఇన్చార్జి కేసరి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

క్విక్ కామర్స్‌తో సులభంగా గిఫ్ట్లు, హోస్టింగ్ సేవలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్విక్ కామర్స్ ద్వారా సేవలు అందుబాటులో ఉండేవిధంగా ఏర్పాట్లు చేసినట్లు సంస్థ ప్రతినిధి కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లు శుభ్రం చేసుకోవడం, ఇన్స్టాక్ క్లియర్ చేసుకోవడం, గెట్-టుగెదర్లు ప్లాన్ చేయడం, కుటుంబాన్ని హోస్ట్ చేయడం.. వంటి సేవలు పొందవచ్చని అన్నారు. అన్ని రకాలైన సేవలు కేవలం నిమిషాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. క్విక్ కామర్స్ సహాయంతో కేవలం ఒక బహుమతితో కాకుండా మరిన్ని సేవలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు.

కొండ ప్రాంత సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పశ్చిమంలో నెలకొన్న కొండ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ 27న సర్కిల్ వన్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు పిలుపు నిచ్చారు. గురువారం 49, 50వ డివిజన్లో సిపిఎం బృందం నాయకులతో కలిసి సత్యబాబు పర్యటించారు. కొండ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి జనాన్ని చైతన్యవంతులను చేస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా నగర కమిటీ సభ్యులు బి రాజుతో కలిసి సత్యబాబు మీడియాతో మాట్లాడుతూ టైలర్‌పేట కొండ ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్న చోట రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని, పాడైన మురుగు కాలువలు బాగు చేయాలని తమ పర్యటనలో ప్రజలు నుండి ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. పాలకులు మారినా కొండ ప్రాంతాల ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి 17 సంవత్సరాలు అవుతున్న నేటికీ వినియోగంలోకి తీసుకురాలేదన్నారు.

నూకాలమ్మ గుడి కొండ ప్రాంతంలో మంజూరైన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు నేటికీ ప్రారంభించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగరానికి ఇవ్వాల్సిన రూ.643 కోట్లు గ్రాంట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27న సర్కిల్ వన్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి రాము, ఎం లక్ష్మణ్, కె దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతి దేవి అలంకారంలో భ్రమరాంబ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం (పాత శివాలయం) నందు కార్తీక మాసం నక్త దీక్ష మహోత్సవంలో భాగంగా గురువారం రెండోవ రోజు శ్రీ భ్రమరాంబ అమ్మవారు పార్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు రాచకొండ నాగరాజుశర్మ, అభిషేకపండిత్ కొత్తపల్లి సాయి కృష్ణ శర్మ, సహాయక అర్చకులు నాదెళ్ళ లక్ష్మీ, రాఘవేంద్ర శర్మ, అయ్యప్ప దేవస్థానం ప్రధాన అర్చకులు కె మురళీధరన్, నంబూద్రి అమ్మవారికి త్రిశతి ఖడ్గ మాల, సహస్రనామార్చన నిర్వహించారు. శ్రీ మల్లేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహాలింగార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో నటరాజన్ షణ్ముగం, ఆలయ పాలక మండలి చైర్మన్ బొమ్ము మధు, మండలి సభ్యులు నాగోతి విజయ నిర్మల, పాల్గొన్నారు.

54 మంది వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 54 మందికి న్యాయమూర్తి జరిమానా విధించారు. 5వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 54 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని గురువారం ఆరో అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 54 మందిలో 12 మందికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.1.80 లక్షలు జరిమానా విధించారు. మిగిలిన 42 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తంగా రూ.4.20 లక్షలు జరిమానా విధించారు.

ప్రకృతి వ్యవసాయం మేలు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం, రామన్నపాలెంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో దాదాపు 30 రకాల పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, దుంప, తీగ జాతులను పండిస్తున్న రైతు ప్రశాంత్ పొలాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధాన పంట ఖర్చును అంతర పంటల ద్వారా పొందే విధానాన్ని, ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్న తీరు గురించి రైతును అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి సేద్యం మంచి లాభాలను ఇస్తుందని కలెక్టర్ చెప్పారు. పురుగు మందులు కాంప్లెక్స్ ఎరువు లు అధికంగా వాడటం వల్ల ఆహార ధాన్యాలు కూరగాయలు విషయంగా మారుతున్నాయని వాటికి దూరంగా ప్రకృతి వ్యవసాయం ఎంతో మెరుగైనదని చెప్పారు. అనంతరం ఏ.కొండూరు లో రైస్ మిల్లును పరిశీలించి రైతు సేవ కేంద్రాల కు సకాలంలో గోనె సంచులు పంపాలని ఆదేశించారు. వరి ధాన్యం సేకరణ

కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం సేకరణ షెడ్యూల్‌ను 7337559375 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పొందవచ్చని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమాచారం కోసం 1967 టోల్ ఫ్రీ నెంబర్‌ను లేదా జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 7702003571ను సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డీఓ కె.మాధురి, ఏపీ సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వై.శంకర్ నాయక్, తహసిల్దార్ కె. లక్ష్మి, డిఎంఓ నాగేశ్వ రమ్మ పాల్గొన్నారు.

నేత్రపర్వంగా దుర్గమ్మకు గాజుల అలంకరణ ఉత్సవం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో గాజుల అలంకరణ ఉత్సవం కన్నుల పండుగ నిర్వహించారు.



దుర్గమ్మ ప్రధాన ఆలయం ప్రాంగణం వెలుపలతోపాటు అంతరాలయాన్ని రంగురంగుల గాజులను వివిధ సుందరా కృతులతో రమణీయంగా తీర్చిదిద్దారు. మల్లికార్జున మహా మండపం ఆరవ అంతస్తు నందు ప్రత్యేక వేదికపై అమ్మవారి ఉత్సవ మూర్తిని నెలకొల్పి గాజులతో సుందరంగా అలంకరణ చేశారు. గాజుల అలంకరణ ఉత్సవంలో భాగంగా అమ్మవారికి ఈవో శీనా నాయక్ దంపతులు, దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ దంపతులు తొలి పూజలు నిర్వహించారు. గాజుల అలంకరణలతో దర్శనమిస్తున్న దుర్గమ్మను యాత్రికులు విశేషంగా తరలివచ్చి దర్శనం చేసుకున్నారు.

'స్కూట్' ఆగ్నేయాసియా నెట్‌వర్క్ విస్తరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆగ్నేయాసియా నెట్‌వర్క్ విస్తరణలో భాగంగా మెడాన్, పాలెంబాంగ్, సెమరాంగ్‌లకు స్కూట్ విమానాలను క్రమంగా ప్రారంభించనుందని సంస్థ ప్రతినిధి ఎస్.ఎం.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. విమాన ప్రయాణాలకు బలమైన డిమాండ్‌ను తీర్చడానికి బ్యాంకాక్, బాలి, జకార్తా, కో సామ్యూయ్, కోట కినాబాలు, కూచింగ్, మనాడో, పెనాంగ్, సురబయ, వియంటియాన్ యోగ్యాకార్టాలకు విమానాల ఫ్రీక్వెన్సీల పెరుగుదల అక్టోబర్ 2025 నుండి క్రమంగా ప్రారంభమవుతుందని తెలిపారు. సింగపూర్ ఎయిర్లైన్స్ తక్కువ-ధర అనుబంధ సంస్థ స్కూట్ అని తెలిపారు. ఈ విమానాలు డిసెంబర్ 2025- ఫిబ్రవరి 2026 మధ్య క్రమంగా ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఇండోనేషియాలో ఉనికిని బలోపేతం చేస్తాయని తెలిపారు. మరింత వైవిధ్యమైన ప్రయాణ అనుభవాలను అందిస్తాని వెల్లడించారు.

డీసిల్టింగ్ పనులు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ : నగర వ్యాప్తంగా వర్షపు నీరు నిలబడ కుండా సత్వ రమే బయటకు పంపించే ఏర్పాట్లు చేయాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

టిక్కిల్ రోడ్డు, మదర్ థెరిస్సా జంక్షన్, పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డు, లయోలా కాలేజ్ రోడ్డు, ఈఎస్ఐ హాస్పిటల్ జంక్షన్, ఇన్నర్ రింగ్ రోడ్, 33 తూములు సెంటర్ ప్రాంతాలన్నీ పర్యటించి వర్షపు నీరు ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డీసిల్టింగ్ పనులు ఎప్పటికప్పుడు జరుగుతుండాలని, వర్షపునీటి ప్రవాహంలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ధర్నా చౌక్ వద్దగల అన్న కాంటీన్‌ను పరిశీలించారు.

20న 'చలో విద్యుత్ సౌధా'ను విజయవంతం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, డిస్కంల ప్రైవేటీకరణ ఆపాలని, నవంబర్ 20న జరిగే 'చలో విద్యుత్ సౌధా'ను విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు నేతలు గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. విజయవాడ నగరంలోని ప్రతి సబ్ స్టేషన్‌కు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనంచేసి రెగ్యులర్ చేయటం, జెఎల్ఎం గ్రేడ్-2లు, పీస్‌రేట్ వర్కర్లు, స్టోర్ హమాలీస్, రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలపై యాజమాన్యంతో అనేకసార్లు చర్చలు జరిగినా, విజ్ఞాపన పత్రాల అందించినా, ధర్నాలు నిర్వహించినా యాజమాన్యం, ప్రభుత్వం స్పందించలే



దన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నవంబర్ 20న అన్ని రాష్ట్రాల్లో 'చలో రాజధాని' కార్యక్రమానికి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇఇఎఫ్ఐ) పిలుపునిచ్చిందని తెలిపారు. మన రాష్ట్రంలో జరిగిన ఒప్పందానికి నిరసనగా అదే రోజు విజయవాడలో 'చలో విద్యుత్ సౌధా'కు యూనియన్ నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా రీజనల్ అధ్యక్షులు ఎల్.రాజు, సిఐటియు తూర్పు నగర కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

బిఇడి రెండో సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబందించి బీఈడీ, స్పెషల్ బీఈడి 2వ సెమిస్టర్ ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఆదేశాల మేరకు గురువారం విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి వీర బ్రహ్మచారి తెలిపారు. బీఈడీ -2 వ సెమిస్టర్ 1351 మంది రాయగా 71.13 శాతం ఉత్తీర్ణత శాతంతో 961 మంది, స్పెషల్ బీఈడి - 2 వ సెమిస్టర్ 66 మంది రాయగా 84.85 శాతం ఉత్తీర్ణతా శాతంతో 56 మంది ఉత్తీర్ణులయ్యారని వీర బ్రహ్మచారి తెలిపారు. పున:మూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు నవంబరు 04 వరకు వెబ్సైట్ లో సూచించిన రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పునః మూల్యాంకన పూర్తి వివరాలను వెబ్సైట్ లో (www.kru.ac.in) పొందుపరచినట్లు తెలిపారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలం కూచిపూడిలోని వెనకబడిన తరగతుల బాలికల ప్రభుత్వ వసతి గృహంలోని విద్యార్థులకు పెడసనగల్లు గ్రామస్తులు చిట్టూరి నానిబాబు పోషక ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. హాస్టల్లోని 50 మందికి పైగా గల బాలికలకు ప్రొటీన్ బాటిల్స్, విటమిన్స్, యాంటీబైటిక్స్ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నానిబాబు మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం తీసుకో వాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో వార్డెన్, విద్యార్థినులు పాల్గొన్నారు.

అధ్వానంగా కరగట్టు రహదారి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి వార్పు దగ్గర నుంచి అయోధ్య వరకు ఆరు కిలోమీటర్లు కరగట్టు రహదారి అధ్వానంగా ఉండడంతో రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం పొలాలకు వెళ్లే రైతులు కనీసం సైకిలు వెళ్లే పరిస్థితి కూడా ఉండడంలేదని వాపోతున్నారు. రోడ్డు అద్వానంగా ఉండటంతో ఈ ప్రాంతంలో పండిన కూరగాయలు తరలించాలంటే చాలా ఇబ్బంది పడాల్సి వస్తోందని వాపోతున్నారు.రోడ్డుకు కనీసం ప్యాచ్ వర్క్ అయినా చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

మోపిదేవి ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు

ప్రజాశక్తి-మోపిదేవి : ఈనెల 25 నాగుల చవితి పర్వదినం పురస్కరించుకుని మోపిదేవి శ్రీ సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో ఏర్పాటు జరుగు తున్నాయి. దీంట్లో భాగంగా గురువారం ఆలయ ఆవరణలో ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసా దరావు, ఆలయ సూపర్డెంట్ మధుసూదన్ రావు, తోట చెన్నకేశవులు, నాగరాజులు ఆలయ క్యూలైన్లు పరిశీలిం చారు. నాగుల చవితి పర్వదినం పురస్కరించుకుని మోపిదేవి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనాతో ఆలయ అధికారులు అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. 25 శనివారం నాగుల చవితి పర్వదినం పురస్కరించుకొని తెల్లవారి జామున 2. 30 నిమిషాలకు అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ దంపతులచే తొలి పూజా కార్యక్రమం నిర్వహిస్తారని ఆలయ అధికారులు తెలిపారు. ఆలయం వద్ద ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయడంతో పాటు పూర్తిస్థాయిలో బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు.

క్యూలైన్లను పరిశీలిస్తున్న ఆలయ డిప్యూటీ కమిషనర్

నీట మునిగిన పంట పొలాల పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పంట పొలాలలో నిలిచిన నీటి బయటకు పారగొట్టాలని మచిలీపట్నం వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.కె నాగేంద్రరావు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఎం రామ్ కుమార్, వీఎఎ శిరీషతో కలిసి గురువారం మచిలీపట్నం మండలంలోని బుద్దాలపాలెం, బొర్రపోతుపాలెం గ్రామాలలో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలకొరిగిన వరి దుబ్బులను లేవదీసి కట్టాలని సూచించారు. పూత దశలో వున్న వరి పొలాలకు మానిపండు తెగులు నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల కార్బెండ జిమ్ పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వెన్న సునీత, కొక్కు రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొక్కు ప్రభావతి, నాయకులు వన్నెం సునీల్, కుంభం రామస్వామి, కాగిత శ్రీరాములు,రైతులు పాల్గొన్నారు.

భూరి విరాళాలతో దేవస్థానాల జీర్ణోద్ధరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : భూరీ విరాళాలతో గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ గంగానమ్మ దేవస్థానాల జీర్ణోద్ధరణ పనులు పరుగులు తీస్తున్నాయి. గురువారం కొసరాజు వెంకట రామకష్ణారావు, సరోజనమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు కొసరాజు బాపయ్యచౌదరి, విజయ దంపతులు రూ.1,02,232, స్థానిక ఆర్యవైశ్య సంఘం వారు రూ.3,06,942 విరాళాలను అందించారు. కార్యక్రమంలో ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, డైరెక్టర్ వల్లభనేని బుడ్డిబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు వెనిగెళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు మండలంలో విరాళం అందజేస్తున్న దృశ్యం

దేవాలయ నిర్మాణానికి సాయం

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో జీర్ణోద్ధరణ దశలో ఉన్న శ్రీ వేణు గోపాల స్వామి దేవాలయం పునరుద్ధరణ నిమిత్తం పెదమద్దాలి గ్రామానికి చెందిన త్రిపురనేని వెంకట పరమేశ్వరరావు,రమాదేవి దంపతులు 2 లక్షల 16 వేల రూపాయల నగదు చెక్కును ఆలయ అధికారి జన్ను వేంకటేశ్వర రావు కుగురువారం అందచేసారు.

పామర్రు మండలంలో నగదు చెక్కు అందిస్తున్న త్రిపురనేని దంపతులు

దాతల సేవాతత్పరత అభినందనీయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రభుత్వానికి సహాయ సహాయ సహకారాలు అందిస్తూ ప్రజాసేవలో మేము సైతం అంటూ ముందుకురావడం అభినందనీయమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు ఐడీబీఐ బ్యాంకు రూ. 5లక్షలు విలువైన జనరేటర్, వై ద్యశాలకు వచ్చేవారు కూర్చునేందుకు శ్రీవిశ్వశాంతి విద్యా సంస్థల చైర్మన్ మాదల సు బ్రమణ్యేశ్వరరావు రోటరీ క్లబ్ ద్వారా రూ.1.50లక్షలతో నిర్మించిన షెడ్డు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజాసేచేయాలనే దక్పథంతో పనిచేసి ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం, విశ్వాసం పెపొందేలా అధికారులు, నాయకులు కృషి చేయాలన్నారు. మెరుగైన వైద్యసేవలందించడం ద్వారా ప్రభుత్వ వైద్యశాలల పట్ల ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కలిగేలా వైద్యులు కషిచేయాలని సూచించారు. వైద్యశా లకు అవసరమైనవి సమకూర్చేందుకు విశేషంగా కృషిచేస్తున్న వైద్యశాల అభివద్ధి కమిటీ చైర్మన్ మండవ జయదేవ్ అభినందనీయులన్నారు. డీసీహెచ్ ఎస్ శేషుకుమార్, ఐడీబీఐ మేనేజర్ అనుదీప్, అసిస్టెంట్ మేనేజర్ ఆంజనే యులు, ఉయ్యూరు చైర్మన్ వి.సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

వైద్యశాలలో కొత్త జనరేటర్‌ను ఎమ్మెల్యే బోడె ప్రసాద్

వర్షపు నీరు తొలగింపు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : అకాల వర్షాల కారణంగా మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో రోడ్లపై నిలచిన వర్షపు నీటి తొలగింపు చర్యలు పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టారు. రోడ్లపై చేరి ప్రజలు రాకపోకలకు ఆటంకములు ఏర్పడడంతో పంచాయతీ కార్యదర్శి ఏజేయల్ నరసింహారావు ఆదే శాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ పర్యవేక్షణలో వర్షపు నీటిని డ్రైనేజీలోనికి వెళ్ళే విధంగా పారిశుధ్య కార్మికులచే యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహించారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న దిలీప్‌కుమార్

అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా దిలీప్‌కుమార్ బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం అర్బన్ బ్యాంక్ నూతన ఛైర్మన్‌గా ఐ.దిలీప్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ కూటమిలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ పదవులు లభిస్తాయన్నారు. నూతన పాలక వర్గం పదవులకు వన్నె తెచ్చే విధంగా పని చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా తనకు వైస్ ఛైర్మన్ పదవి ఇస్తానని హామీ ఇచ్చి విస్మరించాని వంపుగడవల చౌదరి కార్యక్రమం నుండి బాయ్ కాట్ చేసి బయటకు వెళ్ళిపోయారు.

కొండలమ్మ దేవస్థానంలో లక్ష దీపోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కార్తీక మాసం సందర్భంగా గురువారం మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడివాడకు చెందిన ఇంటి రామ వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఈడే మోహన్, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండల రావు, సిబ్బంది పాల్గొన్నారు.

బోనస్ పంపిణీ చేస్తున్న చలసాని ఆంజనేయులు

బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : కృష్ణా జిల్లా సహకార పాల ఉత్పత్తుల సంఘం (కృష్ణా మిల్క్ యూనియన్)లో పాల సేకరణ, సంఘ అభివద్ధికి కృషి చేస్తున్న సిబ్బందికి బోనస్‌ను (పాల సేకరణ ఆధారిత ప్రోత్సాహకం) గురువారం పంపిణీ చేశారు. వీరవల్లి ప్లాంట్ ఆవరణలో నిర్వహించిన ఈకార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని వేతన కార్యదర్శులకు 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను 18,19,198 రూపాయల బోనస్ నగదును యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు పంపిణీ చేశారు. సంఘం మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , ప్రొక్యూర్మెంట్ జనరల్ మేనేజర్ పారీ , సంఘ అధ్యక్షులు, వేతన కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి- నందిగామ : విద్యుత్ కాంట్రాక్టు సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 20న జరిగే చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కటారపు గోపాల్ పేర్కొన్నారు. చందాపురం సబ్ స్టేషన్ వద్ద గురువారం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా కటారపు గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, పవర్ జేఏసీలు 28 వేల మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను మరోసారి మోసం చేసిందన్నారు. విద్యుత్ సంస్థలో ఉద్యోగుల సమస్యలతోపాటు కాంట్రాక్ట్ కార్మికులను విలీనం చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత శుక్రవారం జరిగిన చర్చల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ విద్యుత్ సంస్థలో విలీనం చేస్తారని కార్మికులంతా ఆశతో ఎదురు చూశారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం, పవర్ జెఎసిలు మోసం చేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.తిరుమలదేవి, యూనియన్ నాయకులు డి.శ్రీనివాసరావు, కిరణ్, కోటిరెడ్డి, సాల్మన్, పాల్గొన్నారు.

పేదలకు భూములు పంచాలని వినతి

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల, వీరులపాడు మండలాల పరిధిలో రిజర్వ్ ఫారెస్ట్ సమీపంలోని ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వేమకుంట బంజరు భూములను భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలనీ కోరుతూ ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో కంచికచర్ల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గురువారం నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందిన పలువురు స్థానిక ఛెవిటికల్లు రోడ్డు సెంటర్‌లో గల అంబేద్కర్, మదర్ థెరిస్సా విగ్రహాలకు పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వేమకుంట బంజారు భూములను ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రసిడెంట్ జల్లి కార్లమార్క్స్, సభ్యులు నీలం సర్వేశ్వరరావు, మందా వసంత, చిట్లూరి ప్రభావతి, తెరటి సురేష్, తదితరులు పాల్గొన్నారు

కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

ప్రజాశక్తి- నందిగామ: అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేసి కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించాలని ఎన్టీఆర్ జిల్లా ఎస్‌సి సెల్ సెక్రటరీ గుంటి అనిల్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కౌలు రైతు కుటుంబానికి పెట్టుబడి సాయం కింద ప్రతి ఏడాది రూ.20 వేలు ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసి గద్దెనెక్కిన తర్వాత ఆచరణలో విస్మరించిందని విమర్శించారు. మొదటి దఫాగా అక్టోబర్ నెలలో దీపావళి కానుకగా ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో మొదటి విడతగా రూ.10 వేలు కౌలు రైతుల ఖాతాలో జమ చేస్తామని వాగ్దానం చేశారని, ఈ లబ్ధి పొందడానికి కౌలురైతు గుర్తింపు కార్డు, ఈ-పంటలో వారు సాగు చేస్తున్న పంటలను నమోదు చేసుకోవాలని సూచించారని తెలిపారు. తీరా దీపావళి పండగ అయిపోయిందని, అన్నదాత సుఖీభవ పథకం ఎక్కడని కౌలు రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కౌలు రైతుల పట్ల ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే భూమి లేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు పెట్టుబడి సాయాన్ని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.

మొక్కజొన్న రైతు అతలాకుతలం

ప్రజాశక్తి-వీరులపాడు : ఎన్‌టిఆర్ జిల్లాలో మొక్కజొన్న రైతులు అతలాకుతలమవుతున్నారు. అకాల వర్షాలతో అష్టకష్టాలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లేక దిగాలు చెందుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయివేటు వ్యాపారులకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.వీరులపాడు మండలంలో 3393 హెక్టార్లలో మొక్కజొన్న సాగు జరుగుతోంది. అష్ట కష్టాలు పడి సాగుచేసిన పంటను కాపాడుకునేందుకు తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొక్కజొన్నలు మొలకెత్తుతున్నాయి. పండిన పంటను ఇళ్లల్లో నిల్వ చేసుకోలేక రైతులు ఆరు బయట ప్రదేశాల్లో టార్పాలిన్లు కప్పి దాచుకోవాల్సి వస్తోంది. ఆకస్మిక వర్షాలకు జొన్నలు తడిసిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆరుబయట ఎండబెట్టిన జొన్నలు కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.2,400 ఉన్నప్పటికీ కొనుగోలు చేసే నాథుడు లేరు.



దీంతో, రైతులు తక్కువ ధరకు ప్రయివేటు వ్యాపారులకు విక్రయించాల్సి వస్తోంది. నాణ్యత, తేమ శాతం వంటి కారణాలను సాకుగా చూపి వ్యాపారులు వారికి నచ్చిన ధరకు కొనుగోలు చేస్తున్నారు. క్వింటాలు జొన్నలు సుమారు రూ.18,00లకే కొనుగోలు చేస్తున్నారు. నిల్వ చేసుకునే సామర్థ్యం లేకపోవడంతో రైతులు నష్టానికైనా వ్యాపారులకే అమ్ముతున్నారు. దీంతో పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి కనిపించడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్లో మద్దతు ధరకు మొక్కజొన్నను కొనుగోలు చేస్తే నష్టాల్లో నుండి బయటపడతామని రైతులు తెలిపారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గౌరవరం గ్రామంలో బొడ్డురాయి సెంటర్‌లో వైసిపి ఆధ్వర్యంలో గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఆదూరి కిషోర్, మాజీ సొసైటీ అధ్యక్షులు అనుబత్తుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, మండల కార్యదర్శి మందడపు జగదీష్, గుడికందుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అనధికార మద్యం విక్రయాలపై దాడులు

ప్రజాశక్తి-మైలవరం : మైలవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మండలాల్లో అనధికార మద్యం విక్రయాలపై గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ విజయవాడ వారు విస్తృతంగా దాడులు చేసినట్లు మైలవరం ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడుల్లో పుల్లూరు గ్రామానికి చెందిన మంద పుల్లారావు వద్ద 21 మద్యం బాటిళ్లు కలిగి ఉండటంతో అతనిని అరెస్టు చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నా మన్నారు. అనధికారికంగా మద్యం విక్రయాలు జరపరాదని ఎవరైనా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వాలు విఫలం

- ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-గంపలగూడెం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సకాలంలో యూరియాను సరఫరా చేయడంలో విఫలమయ్యాయని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు విమర్శించారు. సంఘం జిల్లా నాయకులు చెరుకు వీరారెడ్డి అధ్యక్షతన తోట మూలలో రైతు సంఘం 6వ మహాసభ గురువారం జరిగింది. ఈ సభలో ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకుండా వ్యవసాయ రంగాన్ని నీరుగారుస్తున్నాయని విమర్శించారు. రైతులకు సకాలంలో యూరియాను అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాయని తెలిపారు. దేశంలో బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసి, ఆరుగాలం పంటలు పండించే రైతులకు మాత్రం వ్యవసాయ రుణాలను ఎందుకు రద్దు చేయడంలేదని ప్రశ్నించారు. రైతులకు వ్యవసాయ రుణాలను రద్దు చేసి తిరిగి కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహాసభలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సిసిఐ కొనుగోలు కేంద్రాలు తెరిచి ప్రత్తిని



మద్దతు ధరకు కొనుగోలు చేయాలి, రైతులకు రుణాలు రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని, రైతుల భూములు రీ సర్వే జరిగిన గ్రామాల్లో త్వరగా పాస్ పుస్తకాలు ఇవ్వాలని, కట్టలేరు పై నూతన హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని తదితరు తీర్మానాలు ఏకగ్రీవమైనాయి. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మల్లవరపు కుటుంబరావు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుంటుపల్లి వీరభద్రం, కార్యదర్శిగా మద్దిరెడ్డి వెంకటరెడ్డి, గౌరవాధ్యక్షులుగా చెరుకు వీరారెడ్డి, సహాయ కార్యదర్శిగా బొమ్మ రెడ్డి శివరామ కృష్ణారెడ్డితోపాటు మరో 15 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

రిషికొండను అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంగా మార్చండి

- సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ విజ్ఞప్తి

ప్రజాశక్తి- నందిగామ : విశాఖపట్నం రిషికొండ భవన సముదాయాన్ని అంతర్జాతీయ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంగా మార్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 13,542 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రూ.451.67 కోట్ల ప్రజా ధనంతో నిర్మితమైన ఈ భవంతిని ఎలా వినియోగించాలి? అంటూ ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని కోరిందని, అందువల్ల రిషి కొండను అంబేద్కర్ అంతర్జాతీయ స్మారక కేంద్రంగా మార్చి విద్య, వైజ్ఞానిక, శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక రంగాలతో పాటు భారతీయ సంస్కృతి, భారతీయ ప్రాచీన, ఆధునిక చరిత్ర, రాజ్యాంగ ఆవశ్యకత ఇత్యాది అన్ని అంశాలతో కూడిన ప్రపంచ స్థాయి వైజ్ఞానిక కళాఖండంగా రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీంతో రిషికొండ ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగానూ, విశాఖ నగరానికి వన్నె తెస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును స్వయంగా కలిసి ఒక నివేదికను ఇవ్వనున్నట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పని చేయాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గ్రామాలలో సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ అధ్యక్షతన జగ్గయ్యపేట మండలంలోని

అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, గ్రామంలోని నాయకులు, సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్ సమావేశం నిర్వహించారు. గ్రామాలలో గల సమస్యలు.. వాటి పరిష్కారాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె.పద్మావతి, ఏఈ ఎలక్ట్రికల్ కె.రమేష్ బాబు, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ స్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ళ అభివృద్ధికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే సౌమ్య

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గంలోని ముప్పాళ్ళ గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ఉత్తర్వులు విడుదలైనట్లు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ.. దేశంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా గుర్తింపు పొందిన ముప్పాళ్ళ గ్రామానికి అదనపు మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసినందుకు సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ముప్పాళ్ళ అభివృద్ధిలో భాగంగా రోడ్లు, తాగునీటి సదుపాయాలు, శానిటేషన్, విద్యా , ఆరోగ్య రంగాలలో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేసే పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన పల్లపోతుల సత్యనారాయణ, లక్ష్మీకుమారి దంపతులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదానానికి రూ.5116 విరాళంగా అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ లక్ష్మణరావు, ఆలయ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శశికపూర్‌లకు సంబంధిత నగదును గురువారం అందజేశారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఉక్కు కళా వేదికలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గత ఆగస్టు నెలలో కంటిలోపం ఉండి శుక్లాల ఆపరేషన్ చేయబడిన 140 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు అందజేశారు. వారితో పాటుగా కొత్తగా 67 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే కొత్తగా 29 మందికి శుక్లాలు ఆపరేషన్ చేయాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కోఆర్డినేటర్ మైనేని రాధాకష్ణ, జగ్గయ్యపేట నియోజకవర్గ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం గొల్లనపల్లి గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మలింగయ్య చెరువును పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేయడానికి కృషి చేస్తానని, దానిలో భాగంగా అక్కడ బోటింగ్ పాయింట్ ఏర్పాటు చేయడానికి సాధ్య అసాధ్యాలపై సర్వే చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా రూ. 45 లక్షలతో నిర్మించిన రెండు సిమెంట్ కాంక్రీట్ రోడ్లను యార్లగడ్డ ప్రారంభించారు. రూ.2.40 కోట్ల మ్యాజిక్ డ్రైన్ మరియు రూ.24 లక్షల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్ పాల్గొన్నారు.

పంచరామాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి దివిసీమ, రేపల్లె పరిసర ప్రాంతాల ప్రయాణికుల కోసం ఏపీఎస్ఆర్టీసీ అవనిగడ్డ డిపో నుండి పంచరామాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. గురువారం ఆయన డిపో కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లా డుతూ ప్రతి శని, ఆదివారాలలో బస్సు రాత్రి 12 గంటలకు బయలుదేరి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట, పుణ్యక్షేత్రాలను ఒకేరోజు దర్శించుకొని మరుసటి రోజు రాత్రికి అవనిగడ్డకు చేరుతుందని తెలిపారు. పంచరామాలకు ఛార్జీ రూ 1300లుగా నిర్ణయించామన్నారు. ఈ కార్తీకమాసంలో ప్రతి శనివారం ప్రసిద్ధ దేవాలయాలైన బ్రహ్మంగారి గుడి, అహోబిలం, మహానంది, యాగంటి, మంత్రాలయం, అలంపూర్, శ్రీశైలం, త్రిపురాంతకములను దర్శించుకొనుటకు ఈ బస్సులు నడుపుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా ప్రతి నెల పౌర్ణమికి అరుణాచలం గిరి ప్రదక్షణ దైవ దర్శనం చేసుకునే విధంగా ప్రసిద్ధ దేవాలయాలైన కాణిపాకం, సిరిపురం, అర్ధవీడు, అరుణాచలం, కంచి, తిరుత్తని, శ్రీకాళహస్తి లను దర్శించుకొనుటకు సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందుకు రూ 3 వేలు చార్జీలుగా నిర్ణయించామన్నారు. అన్ని యాత్ర సర్వీసులకు ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందని, టికెట్లు కావలసినవారు ఏ టి బి ఏజెంట్ల దగ్గర గాని, ఆర్టీసీ కౌంటర్ దగ్గర గాని పొందవచ్చునని తెలిపారు. శబరిమలయ్యకు అయ్యప్ప భక్తుల కోసం స్పెషల్ బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. వివరాలకు 7382925700,9963658630,9959225466 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన 8 మంది ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో వైద్యం పొందిన సందర్భంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సిఫార్సు ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన మొత్తం 3,03,593 విలువైన చెక్కులను గురువారం షేర్ మహమ్మద్ పేట గ్రామంలోని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బాధిత కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలోని జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, షేర్ మహమ్మద్ పేట గ్రామ నాయకులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి - గుడివాడ :** 15 మంది బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఆఫ్ చెక్కులను కుటమి నేతలు గురువారం పంపిణీ చేశారు. స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో నియోజకవర్గ పరిధిలోని 15 మంది బాధిత కుటుంబాలకు సుమారు రూ.10 లక్షల సిఎంఆర్ఎఫ్

గుడివాడలో చెక్కులు అందిస్తున్న నాయకులు

చెక్కులను కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సుమారు మూడు కోట్లు రూపాయల చెక్కులు ఇప్పటివరకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్, ఎమ్మెల్యే సోదరుడు వెనిగండ్ల రామకష్ణ(నాని), నాయకులు జగన్మోహన్రావు, వాసేమురళి, ప్రండాజు సాంబయ్య, లింగం ప్రసాద్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

రూ 3.37 కోట్లతో పామర్రు మండలాభివృద్ధి : ఎంపిపి

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు మండల అభివృద్ధికి 3.37 కోట్లు నిధులతో పనులు ప్రారంభించనున్నట్లు మండల పరిషత్ అధ్యక్షుడు దాసరి అశోక్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. పలు గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం, తాగునీరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం వంటి పనులకు నిధులు కేటాయించామన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాస్, ఎంపీడీవో

మాట్లాడుతున్న దాసరి అశోక్ కుమార్

కే జ్యోతి, మండల పరిషత్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మారుతీరావు,పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో మౌలిక వసతులు కల్పించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆస్పత్రిలో మౌలిక వసతలను మెరుగుపరచాలని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో జరిగిన హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ (హెచ్‌డిసి) సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో తాగునీటి సౌకర్యం, శానిటేషన్, క్లీనింగ్ వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండి, అత్యవసర సేవలకు వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ ఏ హరికృష్ణ, జగ్గయ్యపేట సొసైటీ ప్రెసిడెంట్ యానాల గోపీచంద్, గౌరవరం సొసైటీ ప్రెసిడెంట్ కట్టా వెంకట నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణంలోని విశ్వభారతి కళాశాలలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. "లైంగిక వేధింపుల నుంచి చిన్నారులు, మహిళల రక్షణలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. జగ్గయ్యపేట ఎస్ఐ జి రాజు ఆధ్వర్యంలో ట్రైనీ ఎస్ఐ సత్యనా రాయణ, ఏఎస్ఐ రాణిలు పోటీలను పర్యవేక్షించారు.

25న మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా నందిగామ ఎసిపి తిలక్ పర్యవేక్షణలో పట్టణంలోని ఉక్కు కళావేదికలో ఈ నెల 25న మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆసక్తి గల వారు రక్తదాన శిబిరంలో పాల్గొని ప్రాణదాతలు కావాలని కోరారు.

త్రివేణి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గుడివాడ : మద్యం సేవించి స్కూల్ బస్సు నడిపిన డ్రైవర్‌పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న త్రివేణి విద్యా సంస్థపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా కార్యదర్శి ఎస్.సమరం డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమరం మాట్లాడుతూ విద్యార్థులను ఇంటి వద్ద నుండి స్కూలుకి తీసుకొచ్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సింది స్కూల్ యాజమాన్యం, అక్కడ ఉన్న ఫ్యాకల్టీ అన్నారు. బస్సు డ్రైవర్లు ఎలాంటి స్థితిలో ఉన్నారు... వాళ్ళు మద్యం సేవించార లేదా అని ఏమాత్రం పరిశీలన చేయకుండా విద్యార్థులను ఆ డ్రైవర్‌కి అప్పజెప్పి దింపమం డటం వలన బస్సు బోల్తా పడినంత పని అయ్యిందన్నారు. ఈ ప్రమాద సమయంలో సుమారు బస్సులో 25 నుంచి 30 మంది విద్యార్థులు చిన్నారులు ఉన్నారన్నారు. ఆ సమయంలో చిన్నారులకు ఏమైనా జరగరానిది జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలన్నీ బస్సు డ్రైవర్లు ఎలాంటి కండిషన్లో ఉన్నారు.. వాళ్ళు నార్మల్‌గా ఉన్నారా లేరా అని ఒకసారి పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల ఫీజుల మీద పెట్టిన దృష్టి విద్యార్థులకు భవిష్యత్తు మీద పెట్టడంలేదని ఆరోపించారు. మరోసారి ఇలాంటి సంఘటన జరక్కుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గుడివాడ పట్టణ కార్యదర్శి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు : తహశీల్దార్

ప్రజాశక్తి -నందివాడ : ధాన్యం చేతపట్టుకుని వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బంది పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల తహసిల్దార్ గురుమూర్తి రెడ్డి చెప్పారు. గురువారం మండలంలోని పుటగుంట గ్రామంలో ఉన్నటువంటి రైస్ మిల్లును ఆకస్మిక తనిఖీ చేపట్టారు.

మిల్లు యజమానితో ఆయన మాట్లాడుతూ ఆరుకాలం పంటను పండించి సొమ్మును చేసుకునేందుకు మిల్లు వద్దకు ధాన్యాన్ని చేరుస్తారని వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే మిల్లు గంటకు ఎన్ని టన్నుల ఆడే కెపాసిటీ , డ్రాయర్, సర్టెక్స్ మిషన్లను, మిల్లు గోడౌంలో సంచుల నిల్వను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గణేష్, వీఆర్వో కోటే నాగులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దేవభక్తుని చక్రవర్తి

చక్రవర్తి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమ లూరు నియోజ కవర్గ వైసిపి సమన్వ యకర్త దేవభక్తుని చక్రవర్తి పుట్టినరోజు సందర్భంగా కానూరులోని పార్టీ ఆఫీస్‌లో ఆయన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నేతలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ లు బిందుమాధవి (కుందేరు), ఉమాదేవి (కోలవెన్ను), యువనేతలు మాదు రాఘువా, మాదు అయ్యప్ప, భీమవరపు రాజగోపాల్ రెడ్డి, యార్లగడ్డ సుందరయ్యలు పాల్గొన్నారు.

గోతుల్లో నీరు బయటకు పంపిస్తున్న ఆటోడ్రైవర్లు

గోతుల్లో వర్షపు నీరు తొలగింపు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : అత్యంత మరమ్మతులకు గురైన ముదినేపల్లి-గుడ్లవల్లేరు రోడ్డుపై ఉన్న మోకాల్లోతు గోతుల్లోని వర్షపునీటిని శ్రీ కనకదుర్గా ఆటో వర్కర్స్ యూనియన్‌కు చెందిన ఆటో డ్రైవర్లు గురువారం తొలగించారు. జోరువానలో సైతం తమతో పాటు వాహన చోదకులకు ఆటంకంగా మారిన వర్షపునీటిని సమిష్టిగా తొలగించి సమాజం పట్ల తమకున్న సేవాతత్పరతను చాటుకున్నారు. ఈ గోతుల్లో వర్షపునీరు తిష్ట వేయటంతో లోతు ఎంత ఉందో తెలియని వాహన చోదకులు ఆ గోతుల్లో పడిపోయి తీవ్ర గాయాల పాలవుతున్నారు. వెంటనే ఈ రోడ్డును నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ రోడ్డు పనులకు ప్రభుత్వం రూ2.50 కోట్లను కేటాయించింది. ఆ రోడ్డు పనులను ప్రారంభించనున్నట్లు కొద్ది నెలల క్రితం అధికారులు తెలిపారు. కాని ఇంతవరకు ఆ పనుల నిర్వహణ జాడే లేకుండా పోయింది.

స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ నందిగామ డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికలను శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, ఎంఈఓ ఎల్ చిట్టిబాబు, రావూరి విశ్వనాథం, తాళ్లూరి వెంకటేశ్వర్లు, కారుపాటి డేవిడ్, ఉపాధ్యాయులు, క్రీడా విభాగాధికారులు, పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

ప్రజాశక్తి-వత్సవాయి/జగ్గయ్యపేట: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వత్సవాయి మండలంలోని గ్రామైక్య సంఘాల విఓఎలు గురువారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విఓఎలు మాట్లాడుతూ గ్రామైక్య సంఘాల (విఓఎ)ల కాలపరిమితి నిలిపివేసినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గౌరవ వేతనాన్ని రూ.10 వేలకు పెంచాలని, ఫేషియల్ అటెండెన్స్ నుంచి మినహాయించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ విఓఎల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నృత్యాలు, పాటల కళాకారులకు అవార్డులు ప్రదానం

విజయవాడ : నృత్యాలు, పాటలలో ప్రతిభ కనపరిచిన పలువురు కళాకారులకు త్రివేణి సంగమం కల్చరల్ అసోసియేషన్ (హైదరాబాద్) వారు బుధవారం రాత్రి స్థానిక గాంధీనగర్ స్టూడియోలో బహుమతులు, అవార్డులు అందజేశారు. బెస్ట్ సింగర్ అవార్డులను శైలజ, బి.ఎలిజబెత్ రాణి, డాక్టర్ కె.కృపావస్థి, నంది అవార్డులను రాజ్యం, సునీత, సావిత్రీ బాయి పూలే అవార్డును పారిపల్లి లతా శ్రీనివాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ రాజా రామన్న, బి.ఎలిజిబెత్ రాణి, శైలజ పాడిన పలు చిత్రాల్లోని పాటలు ప్రేక్షకుల్ని అలరించాయి. సంతోష్, కె.హరిశ్రీసాయి, జాస్విన్, ఎం.స్వాతి, వి.చందన, పి.గీతామాధురి, పి.పునీతశ్రీ, ఎం.శ్రీనాగ సాత్విక నత్యాలు ఆకట్టుకున్నాయి. ఎన్టీఆర్ అవార్డ్ గ్రహీత, నాట్య గురు డాక్టర్ వేదాంతం పార్ధసారధి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

తెలుగు సినీ గాన కళా వైభవం ప్రారంభం

విజయవాడ : తెలుగు టాకీ సినిమాకు 94 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం నుండి వచ్చే మంగళవారం వరకు వారం రోజులపాటు స్థానిక గాంధీనగర్ కౌతా పూర్ణానంద కళావేదికపై 'తెలుగు సినీ గాన కళా వైభవం' నిర్వహిస్తున్నారు. రోజుకో సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమం బుధవారం సాయంత్రం ప్రారంభమైంది. అలనాటి తెలుగు సినిమా కళా వైభవానికి సంబంధించి పలు ఛాయాచిత్రాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, తెలుగు కళావాహిని, కా.జీఆర్కే – పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీకళాభారతి ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి జరిగింది. కే దుర్గా ప్రసాదరావు, కళాంజలి వెంకట్, కె.వి.బి.ఆనంద్, సుమలత, కోట వెంకటేశ్వరరెడ్డి, దుర్గా నాగమణి, రంజాన్ బీ, వి.కామేశ్వరి, శ్యాంప్రసాద్, డేవిడ్ రాజు తదితర గాయనీ గాయకులు పలు చిత్రాల్లోని సోలో, డ్యూయెట్ సాంగ్స్ పాడి ప్రేక్షకుల్ని అలరించారు. డాక్టర్ పరుచూరు విజయలక్ష్మి, సిహెచ్ చిట్టిబాబు, బి.వి.వీరభద్రరావు తదితరులు సమన్వయ పరిచారు.

క్రీడా రంగం అభివృద్ధికి కృషి

• శాప్ చైర్మన్ రవి నాయుడు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 13 ఔట్ సోర్సింగ్ కోచ్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు గురువారం నగరంలోని శాప్ ప్రధాన కార్యాలయంలో నియామక పత్రాలను శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి, క్రీడా ప్రతిభను అభివృద్ధి చేసేందుకు శాప్ నిరంతర కృషి చేస్తోందని తెలిపారు. అలాగే రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) మొట్టమొదటిసారిగా పారాస్పోర్ట్స్, షూటింగ్ విభాగాలకు కోచ్‌లను నియమించడం రాష్ట్ర క్రీడా అభివద్ధిలో ఒక మైలురాయిగా పేర్కొన్నారు. కొత్తగా నియమించబడిన కోచ్‌లు యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి రాష్ట్రానికి కీర్తి తీసుకురావడంలో అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ 13 మంది కోచ్‌లు ఆర్చరీ, బాడ్మింటన్, కానోయింగ్ అండ్ కయాకింగ్, క్రికెట్, ఖో–ఖో, టెన్నిస్, రోలర్ స్కేటింగ్, రోయింగ్, షూటింగ్, స్విమ్మింగ్, పరాస్పోర్ట్స్ (అథ్లెటిక్స్), యోగా వంటి విభాగాలకు చెందినవారు కాగా, వీరు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో తమ సేవలను అందించనున్నారు.

సామాజిక, ఆర్థిక, మానవాభివృద్ధి సూచికల్లో పురోగతి

• కేంద్ర ప్రభారీ అధికారి అశోక్‌బాబు

ప్రజాశక్తి-వత్సవాయి : ఎన్‌టిఆర్ జిలాల్లో ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద ఉన్న పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం ఆకాంక్షిత బ్లాకులను ఆదర్శ బ్లాకులుగా తీర్చుదిద్దేందుకు కృషి జరుగుతోందని.. పెనుగంచి ప్రోలులో 40 సూచికల్లో ఇప్పటికే 25 సూచికల్లో 100 శాతం పురోగతితోపాటు మిగిలిన సూచికల్లోనూ అభివృద్ధి చెంది ప్రగతి నమోదైనట్లు కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు అన్నారు. సెంట్రల్ వాటర్ మిషన్ డైరెక్టర్, కేంద్ర ప్రభారీ అధికారి అశోక్‌బాబు ఆకాంక్షిత మండలమైన పెనుగంచిప్రోలులో గురువారం విస్తృతంగా పర్యటించారు. తొలుత ఆయన శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆవరణలో మొక్కలు నాటారు. ఆసుపత్రి ద్వారా అందుతున్న ప్రసూతి సేవలు, టీబీ వైద్య సేవలు, నిక్షయ్ మిత్రా ప్రచార కార్యక్రమం అమలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీ కాకాని వేంకటరత్నం ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద అమలు చేస్తున్న మెనూను ప్రరిశీలించారు. అనంతరం గ్రామంలోని సక్షం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి.. చిన్నారులతో ముచ్చటించి, వారి నైపుణ్యాలను పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం మెనూతో పాటు న్యూట్రిషన్ కిట్లను పరిశీలించారు. సుబ్బాయగూడెం రోడ్డులోని చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామంలోని పశుచికిత్సా కేంద్రాన్ని సందర్శించి పాడి రైతులతో ముచ్చటించారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో పశుసంవర్ధక రంగం ద్వారా అధిక ఆదాయాలు పొందొచ్చని.. ఇందుకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందుబాటులో ఉంచిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభారీ అధికారి అశోక్‌బాబు రైతులకు సూచించారు. ముండ్లపాడు గ్రామంలోనూ అశోక్ బాబు పర్యటించారు. అనంతరం అశోక్‌బాబు ఎంపిడిఒ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, మానవాభివృద్ధి సూచికల్లో అభివృద్ధి సాధించేలా దేశ వ్యాప్తంగా 500 బ్లాక్‌లను కేంద్రం ప్రకటించగా.. ఇందులో ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు బ్లాక్‌లు/ మండలాలు ఉన్నాయన్నారు. వైద్య ఆరోగ్యం, విద్య, వ్యవసాయ– వ్యవసాయ అనుబంధ సేవలు, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధి ఇలా అయిదు ఇతివృత్తాలకు సంబంధించి మొత్తం 40 సూచికలు ఉన్నాయని.. ఈ సూచికల్లో ప్రగతిని ఎప్పటికప్పుడు మదిస్తూ.. మెరుగైన ప్రణాళికలను అమలుచేస్తూ ముందుకెళ్లడం జరుగుతోందని తెలిపారు. ఈ ప్రయాణంలో ఏవైనా చిన్నచిన్న సమస్యలు ఉంటే గుర్తించి సత్వరం పరిష్కరించేందుకు ఈ విధంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, ఎంపిపి ఎం.గాంధీ, జెడ్‌పీటీసీ వి.నాగమణి, పెనుగంచిప్రోలు సర్పంచ్ వి.పద్మకుమారి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, పశుసంవర్ధక అధికారి కె.విద్యాసాగర్, పాల్గొన్నారు.

ఎన్‌సిసితో విద్యార్థుల్లో దేశభక్తి

• లెఫ్టినెంట్ కల్నల్ అజిత్ సింగ్ తోమర్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించేందుకు ఎన్‌సిసి దోహదపడు తుందని 17వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అజిత్ సింగ్ తోమర్ చెప్పారు. కెబిఎన్ ఎన్‌సిసి ఫస్ట్ ఇయర్ ఎన్‌సిసి విద్యార్థుల ఎంపిక ప్రక్రియను అయన పరిశీలించారు. కొత్తగా ఎంపికైన క్యాడెట్లతో ఆయన ముచ్చటించారు. శారీరక పరీక్ష, లిఖిత పరీక్ష ఆధారంగా క్యాడేట్‌లను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియను కెప్టెన్ కెపిటీ విజయభాస్కర్ సమన్వయం చేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె పివి హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పిఎల్ రమేష్, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

'ఐష్టా' టెన్నిస్ టోర్నీలో ఛాంప్ వీఎంసి ఉద్యోగి

ప్రజాశక్తి-విజయవాడ : ఈ నెల 13 నుంచి 17వ తేదీ వరకు స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్లో 35+ డబుల్స్ విభాగంలో విజయవాడ కార్పొరేషన్ ఎస్టేట్ సెక్షన్ లో పనిచేస్తున్న అడ్మిన్ సెక్రెటరీ రామకూరి రాంబాబు మహేష్‌తో (విజయనగరం) జోడి కలిసి డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో పలు టోర్నమెంట్ లో పాల్గొని విజయం సాధిస్తున్న అడ్మిన్ సెక్రటరీ రామకూరి రాంబాబును వీఎంసి కమిషనర్ ధ్యాన్చంద్ర అభినందించారు.

ఉత్సాహంగా యువజనోత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : అద్భుత ప్రదర్శనలు, ఆకట్టుకునే నృత్యాలు, యువత కేరింతల మధ్య ఎన్టీఆర్ జిల్లా యువజనోత్సవాలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. యువజన సర్వీసుల శాఖ, స్టెప్, క్రిషి ఆధ్వర్యంలో విజయవాడ కేబీఎన్ కళాశాలలో గురువారం జరిగిన ఎన్టీఆర్ జిల్లా యువజనోత్సవాలకు విజయవాడ ఆర్డిఓ కె.చైతన్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ... యువత తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి యువజనోత్సవాలు మంచి వేదికన్నారు. జిల్లా యువత.. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో బహుమతులు సాధించి మంచి పేరు తేవాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లా యువజన సంక్షేమాధికారి, ముఖ్య కార్యనిర్వహణాధికారి యు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన వారికి, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రతి ఏటా జనవరి నెలలో న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి యువజనోత్సవాలలో పాల్గొనే అవకాశం ఉంటుందని చెప్పారు. జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన వివిధ కళాశాలల విద్యార్థులు బందగానం, నత్యం, చిత్రలేఖనం వంటి అంశాలలో పోటీపడ్డారు. అద్భుత ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. జానపద గీతాల విభాగంలో ఎం.సింధు రాజేశ్వరి బందం మొదటి స్థానంలో నిలవగా, టి.కిరణ్ బందం ద్వితీయ స్థానంలో నిలిచింది. జానపద నృత్యం విభాగంలో విఘ్నేష్ కార్తికేయ బృందం మొదటి బహుమతిని, కౌశిక్ బృందం రెండో బహుమతిని దక్కించుకున్నాయి. సైన్స్ మేళలో కె అఖిల బృందం తొలి స్థానంలో, సిహెచ్.హాసిని బృందం ద్వితీయ స్థానంలో నిలిచాయి. స్టోరీ రైటింగ్‌లో కె.బాల మణి ప్రసాద్ ప్రథమ బహుమతిని, కె.ప్రదీప్ కుమార్ ద్వితీయ బహుమతిని పొందారు. పోయెట్రీలో ఎం.శ్రీలేఖ, వి.వర్షిణి మొదటి, రెండు స్థానాలు పొందగా, చిత్రలేఖనంలో డి.సుధీక్ష, ఎం.శ్రీ వైష్ణవి, డిక్లమేషన్లో కే.శ్రావణి, ఎస్కే. నదియా ప్రథమ ద్వితీయ బహుమతులు పొందారు. విజేతలకు విజయవాడ ఆర్డిఓ కే.చైతన్య, మై భారత్, యూత్ ఆఫీసర్ సుంకర రాము మెమెంటోలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ప్రిన్సిపల్ జి.కృష్ణవేణి, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ టి. శ్రీనివాస్, స్టెప్ క్రిషి మేనేజర్ డి.సుబ్బారావు, యువజన సర్వీసుల శాఖ ఫీల్డ్ ఆఫీసర్ అభిజ్ఞాన్, సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ప్రత్యూష ఎంపిక

ప్రజాశక్తి- వీరులపాడు : మణిపూర్ రాష్ట్రంలోని ఇంపాల్ నగరంలో ఖుమన్ లాంపాక ఇండోర్ స్టేడియంలో నవంబర్ 3 నుండి 8వ తేది వరకు జరగబోయే జాతీయ సబ్ జూనియర్ బాల బాలికల ఫెన్సింగ్ పోటీలకు వీరులపాడు మండలం పొన్నవరంలోని ఏకత్వ పాఠశాల విద్యార్థిని వేమిరెడ్డి ప్రత్యూష ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ అమరనేని మనోజ్ తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ అక్టోబర్ 18, 19వ తేదీలలో కాకినాడలోని లక్ష అంతర్జాతీయ పాఠశాల ఇండోర్ హాల్‌లో నిర్వహించిన 12వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల ఫెన్సింగ్ పోటీలలో ఇప్పి వ్యక్తిగత బాలికల విభాగంలో కాంస్య పథకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయ పోటీలలో కూడా ప్రతిభ కనబరచాలని మనోజ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడిని అభినందించారు.